
పూజల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు


గోల్కొండలో..కాంగ్రెస్ నాయకులు


పూజల్లో సినీ నటుడు మంచు మనోజ్


మీరాలంమండిలో బోనమెత్తిన కవిత



బోనమెత్తి..
భక్తితో ప్రణమిల్లి

చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, హోమాలు, కుంకుమార్చనలు చేశారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల నడుమ అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆలయాలకు వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

– చార్మినార్, అబిడ్స్, మెహిదీపట్నం జోన్ల బృందం


సబ్జిమండిలో అంబారిపై అమ్మవారు


అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మెట్టు సాయికుమార్, ఆనంద్‌కుమార్ గౌడ్


గోషామహల్‌లో.. బీజేపీ నాయకుడు పురుషోత్తమ్‌రావు తదితరులు


వేడుకల్లో గన్‌ఫౌండ్రీ కార్పొరేటర్ సురేఖ భీశ్వ ఓంప్రకాష్


బోనం సమర్పిస్తున్న భారత నవయుగ సమాజం కమిటీ సభ్యుడు సత్యనారాయణ యాదవ్ కుటుంబ సభ్యులు


బోనాలతో చిన్నారులు


సుల్తాన్‌షాహీ జగదాంబను దర్శించుకున్న మంత్రి లక్ష్మణ్


కోట మైసమ్మను దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్


వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాకేష్ తివారి


కోట మైసమ్మకు రాజాసింగ్ ప్రత్యేక పూజలు


ఆసిఫ్‌నగర్ శంకర్‌నగర్‌లో..


దర్బార్ మైసమ్మ ఆలయంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి


జెట్‌పూరి మైసమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న ఎంపీ ఈటల రాజేందర్


బజార్‌ఘాట్ ముత్యాలమ్మను దర్శించుకున్న జస్టిస్ అభినంద్ కుమార్ షావిలీ


గాంధీనగర్‌లో..


గోల్కొండ కోటలో అమ్మవారికి 8వ పూజ


సీతారామ్‌బాగ్‌లో.. పరమేశ్వరీ సింగ్, మనోహర్‌గైక్వాడ్


భారతమాత, కోట మైసమ్మ ఆలయంలో..


కోవెల రంగనాయక స్వామికి ఆలయంలో..ఈఓ వసంత


సింహవాహిని అమ్మవారికి బంగారు బోనం సమర్పిస్తున్న సాయిబాబాచారి, వాణిశ్రీ


షేక్‌పేట్‌లో బోనంతో మాజీ కార్పొరేటర్ మామిడి లక్ష్మి


గుండు పోచమ్మ ఆలయంలో.. చైర్మన్ చంటిబాబు దంపతులు


పురానాపూల్ వద్ద తొట్టెల ఊరేగింపులో కార్పొరేటర్ బోయిని దర్శన్, సత్యనారాయణ




మీరాలంమండి అమ్మవారికి బంగారు బోనం


పటేల్‌నగర్‌లో.. గ్రేటర్ బీజేపీ నాయకుడు కృష్ణస్వామి, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణగౌడ్


నల్ల పోచమ్మ ఆలయంలో..ఈటల రాజేందర్, ఆదర్ల మహేష్ తదితరులు


వేడుకల్లో టీఎన్జీఓస్ ఎడ్యుకేషన్ ఫోరం కన్వీనర్ రాజ్‌కుమార్, భాస్కర్


కట్ట మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న స్టేట్ కురుమ యూత్ ప్రెసిడెంట్ తూమ్‌కుంట అరుణ్‌కుమార్


వేడుకల్లో కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తదితరులు


ధూల్‌పేట్‌లో..మంత్రి గడ్డం వెంకట్‌స్వామి పూజలు


బజార్‌ఘాట్ ముత్యాలమ్మ ఆలయంలో..


అంబికానగర్ గాలి పోచమ్మ ఆలయంలో..


పూజల్లో టీఎస్ బసవ కేంద్రం అధ్యక్షుడు నాగ్‌నాథ్ మాశెట్టి కుటుంబసభ్యులు


వేడుకల్లో డీఆర్‌డీవో డైరెక్టర్ రాంబాబు, ఉప్పుగూడ ఆలయ కమిటీ చైర్మన్ జనగామ మధుసూదన్ గౌడ్ తదితరులు

నేడు పాతబస్తీలో అమ్మవారి ఘటాల ఊరేగింపు

చార్మినార్: పాతబస్తీలో 21న నిర్వహించే అమ్మవారి ఘటాల సామూహిక ఊరేగింపునకు పోలీసులు అదనపు బలగాలతో బందోబస్తును కొనసాగించనున్నారు. ఇప్పటికే అవసరమైన పోలీసు బృందాలను రంగంలోకి దింపి శాంతి భద్రతలను పర్యవేక్షిస్తున్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా పాతబస్తీలో సోమవారం నిర్వహించనున్న ఘట పరిసమాప్తి సామూహిక ఊరేగింపును సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు ఆయా ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు అందచనా వేయనున్నారు. ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి.

ఉచిత వైద్య శిబిరం

సాక్షి, సిటీబ్యూరో: బోనాల పండగ నేపథ్యంలో ఆదివారం లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని సెయింట్ జాన్ అంబులెన్స్ సర్వీస్ సెక్రటరీ డాక్టర్ ఎం.మహేంద్ర కుమార్, డైరెక్టర్ వి.వి.వి.ఎస్. మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురికి ఉచిత వైద్య సేవలు అందించామని..గాయపడినవారికి తక్షణమే చికిత్స చేశామని వెల్లడించారు. డాక్టర్ నీరజా లక్ష్మి, సీనియర్ అధ్యాపకులు మోహ్సిన్, రాజ్ కుమార్ సింగ్ శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందించినట్లు వివరించారు.

గవర్నర్‌ను కలిసిన బొమ్మల శ్రీకాంత్

గోల్కొండ: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రత్యేకతలతో కూడుకున్నాయని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు బొమ్మల శ్రీకాంత్ ఆదివారం గవర్నర్‌ను కలిసి ఎల్లమ్మ తల్లి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు జరుపుకొనే పండుగలు ఎన్నో ప్రత్యేకతలతో ఉన్నాయన్నారు. బోనాల పండుగ అంటే తనకు ఎంతో ఇష్టమని తమ కోసం కాకుండా మహిళలు రాష్ట్ర సుభిక్షం కోసం ఈ పండుగ చేసుకుంటారన్నారు. సమితి సలహాదారులు బి.సాయిబాబాచారి, వీర్‌సింగ్ తదితరులున్నారు.

జయశంకర్ విగ్రహాన్ని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గన్‌ఫౌండ్రీ: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేటలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కూల్చివేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్ డిమాండ్ చేశారు. బషీర్‌బాగ్‌లోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జయశంకర్ విగ్రహాన్ని పెట్టేందుకు ఏర్పాటు చేసిన గద్దెను కూల్చివేయడం దారుణమన్నారు. ఈ ఘటనకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు లాల్‌కోట వెంకటచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, కోశాధికారి రాగిఫణి రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.